క్లుప్తంగా

'కొండా' గెలుపుపై హర్షం

తుక్కుగూడ: చెవేళ్ల పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి కొండ విశేశ్వర్‌రెడ్డి గెలుపుపై తుక్కుగూడ మున్సిపాలిటీ అధ్యక్షుడు రచ్చ లక్ష్మణ్ హర్షం వ్యక్తం చేశారు. ఓటు వేసి బీజేపీ అభ్యర్థిని గెలిపించినందుకు కార్యకర్తలకు, ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం మున్సిపాలిటీ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తాజాగా వచ్చిన లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో మున్సిపాలిటీ వ్యాప్తంగా తమ పార్టీ ఇతర పార్టీలతో పోల్చుకుంటే 4,132 ఓట్ల ఆధిక్యం సాధించడం సంతోషించదగ్గ విషయమేనని పేర్కొన్నారు. ఎన్నికల్లో కష్టపడి పని చేసిన పార్టీ శ్రేణులు, కార్యకర్తల శ్రమ వృథా కాలేదన్నారు. మోదీతోనే దేశాభివృద్ధి సాధ్యమన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

హుండీ లెక్కింపు



హుండీ లెక్కిస్తున్న ఉద్యోగులు, భక్తులు

మీర్‌పేట: మీర్‌పేట కార్పొరేషన్ పరిధి జిల్లెలగూడలోని మత్స్యఅవతార వేంకటేశ్వర స్వామి దేవాలయ హుండీని బుధవారం లెక్కించారు. మార్చి 28వ తేదీ నుంచి జూన్ 5 వరకు హుండీ ఆదాయం రూ.1,83,072లు సమకూరిందని కార్యనిర్వాహణాధికారులు ఎల్. మురళి కృష్ణ, వై.శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బొక్క రాజేందర్‌రెడ్డి, ఆలయ మాజీ ధర్మకర్తలు యాదగిరి ముదిరాజ్, జ్ఞానేశ్వరచారి, జంగారెడ్డి, అర్చకులు రామాచారి, రాఘవాచారి, రాకేశ్, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

హరితహారం అభాసుపాలు

- ఎండిన మొక్కలు
- పట్టించుకోని అధికారులు



తుక్కుగూడ ఈ-సిటీలో ఎండి పోతున్న మొక్కలు

తుక్కుగూడ: మున్సిపాలిటీ పరిధిలోని ఈ-సిటీలో హరితహారం అభాసు పాలపాలవుతోంది. ఈ-సిటీ కమాన్ నుంచి పరిశ్రమల వైపు పోయే దారిలో మొక్కలు నాటారు. వాటికి నీరు పోయక పోవడంతో అవి ఎండిపోయాయి. వాటి సంరక్షణ చర్యలు చేసేవారు కరువయ్యారు. దీంతో మొక్కలకు సరిపడ నీరు లభించక అవి పూర్తిగా ఎండిపోతున్నాయి. మొక్కల సంరక్షణ కోసం టీఎస్ఐఐసీ శాఖ నుంచి రూ. లక్షల్లో ఖర్చు చేస్తున్నారు. మొక్కలు ఎండిపోతున్న ఆశాఖ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి ఎంపీడీఓ వెంకయ్య

శంకర్‌పల్లి: గ్రామాల్లో బాలకార్మికుల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలని శంకర్‌పల్లి ఎంపీడీఓ వెంకయ్య అన్నారు. బుధవారం ఆయన ఎంపీడీఓ కార్యాలయంలో పోలీస్, విద్యాశాఖ అధికారులతో బడిబాట కార్యక్రమంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో పాఠశాలకు వెళ్లకుండా బయట తిరిగే, కూలీ పనులకు వెళ్లే బాలకార్మికులను వెంటనే గుర్తించి బడిలో చేర్పించే విధంగా చూడాలన్నారు. గ్రామాల్లో వీవో, ప్రధానోపాధ్యాయులు, ప్రత్యేకాధికారులు, ఇతరులను కలుపుకొని కమిటీలను రూపొందించాలన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం విడుదల చేసిన నిధులను సంపూర్ణంగా వాడుకొని, అవసరమైన సదుపాయాలను కల్పించాలని కోరారు. సమావేశంలో మోకిల ఠాణా ఇన్‌స్పెక్టర్ వీరబాబు, శంకర్‌పల్లి ఠాణా ఎస్సై సత్యనారాయణ, ఐసీడీఎస్, హాస్టల్ వార్డెన్స్ పాల్గొన్నారు.

బిల్ కలెక్టర్ల బాధ్యతలు వీఆర్వోలకు..

- సర్క్యులర్ జారీ చేసిన ప్రభుత్వం
- పర్మినెంట్ ఊసేలేదు
- ఇబ్బందుల్లో కాంట్రాక్ట్ బిల్ కలెక్టర్లు
- న్యాయం చేయాలని వేడుకోలు
- పట్టించుకోని ఉన్నతాధికారులు



బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ భవనం

బడంగ్‌పేట్: తెలంగాణ ప్రభుత్వం మున్సిపల్ కార్పొరేషన్ పేరుతో ఒక సర్క్యులర్ జారీ చేశారు. దాని ప్రకారం బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ బిల్ కలెక్టర్లను తొలగించి వీఆర్వోలకు, వీఏవోలకు బాధ్యతలు అప్పగించనున్నారు. ముప్పై ఏళ్లుగా బిల్ కలెక్టర్లుగా పనిచేస్తున్న తమను పర్మినెంట్ చేస్తామని పదేళ్లుగా ఊరిస్తూ వచ్చారు. విధినిర్వహణలో తాము ఎన్నో ఇబ్బందులు పడి పనులు చేశాం. ఈ పరిస్థితుల్లో తమను పర్మినెంట్ చేయకపోగా విధుల నుంచి తీసివేస్తే తాము ఎలా బతకాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు తమ పరిస్థితి ఏంకావాలని అధికారులను వారు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంలో పట్టించుకునే వారు లేరు. గత ప్రభుత్వంలో వీఆర్వోలు రోడ్డెక్కిన సంగతి అందరికీ తెలిసిందే. వీఆర్వోలను, వీఆర్ఏలను రెవెన్యూ శాఖతో పాటు పలు విభాగాల్లో విధులు నిర్వర్తించేలా ఉత్వర్వులు జారీ చేశారు. అందులో భాగంగానే బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్‌కు 8 మంది వీఆర్వోలను ఎంపికచేశారు. వాస్తవంగా వారు వచ్చినప్పటినుంచి తమకు పని లేకుండా పోయింది. కార్పొరేషన్ కార్యాలయానికే పరిమితం అయ్యారు. ఇప్పుడు ఈ సర్క్యులర్ వెలువడటంతో వీఆర్వోలు కీలకంగా మారారు. బడంగ్‌పేట కార్పొరేషన్‌లో 32 డివిజన్లు ఉండగా ఈ 8మంది వీఆర్వోలను సర్దుబాటు చేశారు. వారికి అసిస్టెంట్లుగా ప్రస్తుతం పనిచేస్తున్న కాంట్రాక్ట్ బిల్ కలెక్టర్లను నియామకం చేశారు. గ్రామ పంచాయతీ వ్యవస్థనుంచి నగర పంచాయతీ, అటు తర్వాతా మున్సిపాలిటీ, కార్పొరేషన్ వరకు సుమారు 25 సంవత్సరాలనుంచి, ముప్పై ఏళ్లుగా విధులు నిర్వహిస్తూ వస్తున్నామని కాంట్రాక్టు బిల్ కలెక్టర్లు చెబుతున్నారు. తమ సర్వీసను దృష్టిలో పెట్టుకుని శాశ్వత ఉద్యోగులుగా గుర్తించి ఫుల్ స్కేల్‌తో పాటు ఇతర అలవెన్సులు అందిస్తామని గత ప్రభుత్వాలు ఇచ్చిన మాటను గుర్తు చేశారు. కానీ రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌కు చెందిన వారిని మున్సిపల్ శాఖలోకి తెచ్చి వీఆర్వోలను బిల్ కలెక్టర్లుగా నియమించడంతో తమకు ముప్పై ఏళ్ల సర్వీస్ ఉండి, వారికి అసిస్టెంట్లుగా నియామకం చేయడం విడ్డూరంగా ఉందని తాత్కాలిక బిల్ కలెక్టర్లు పెదవి విరుస్తున్నారు. ఇంటింటికి తిరిగి పన్నులు వసూలు చేయడంలో తమ పాత్ర కీలకమన్నారు. బిల్లు తీసిఇచ్చే ఆన్‌లైన్ మిషన్లను కూడా తమ నుంచి రికవరి చేసుకుంటున్నట్లు తెలిసిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముప్పై ఏళ్ల గ్రామ పంచాయతీ నుంచి మున్సిపాలిటీ వరకు అందించిన తమ సర్వీసును ఎందుకు గుర్తించడం లేదని వాపోతున్నారు. తమను పర్మినెంట్ చేయడంలో గత ప్రభుత్వాలు నమ్మించి మోసం చేశాయని పేర్కొన్నారు. ఇటీవల ఎన్నికైన కాంగ్రెస్ ప్రభుత్వం ఏకంగా తీసివేసే పనిలో పడిందని తెలిపారు. ఏళ్లకు ఏళ్ల సర్విస్ చేసినా తమను గుర్తించకపోవడం బాధాకరమని చెబుతున్నారు. ఇప్పటికైనా తమను పర్మినెంట్ చేయాలని కాంట్రాక్ట్ బిల్ కలెక్టర్లు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



PROCEEDINGS OF THE COMMISSIONER, BADANGPET MUNICIPAL CORPORATION, RANGA REDDY DISTRICT

సంబంధిత సర్క్యులర్

మొక్కలు నాటి సంరక్షించండి

- జల్‌పల్లి మున్సిపాలిటీ కమిషనర్ అల్లూరి వాణిరెడ్డి

పహాడీషరీఫ్: పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి పౌరుడు విధిగా మొక్కలను నాటి సంరక్షించాలని జల్‌పల్లి మున్సిపాలిటీ కమిషనర్ అల్లూరి వాణిరెడ్డి పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో బుధవారం సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రానున్న భావి తరాల కోసం మొక్కలను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. శుభాకార్యాలు జరుపుకునే ప్రతిఒక్కరూ తమతమ పేరిట కనీసం ఒకమొక్క నాటాలన్నారు. మొక్కలతోనే మానవాళి మనుగడ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ వెంకన్న, హరితహారం ఇన్‌చార్జి సుధీర్, ఎన్విరాన్‌మెంటల్ ఇన్‌చార్జి ఎం.శ్రీనివాస్, రతన్, బుడుమాల కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మొక్కకు నీరు పోస్తున్న కమిషనర్ వాణిరెడ్డి

వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి

- కమిషనర్ అల్లూరి వాణిరెడ్డి
- ముంపు ప్రాంతాల పరిశీలన

పహాడీషరీఫ్: వర్షాకాలాన్ని పురస్కరించుకొని ము న్సిపాలిటీలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కమిషనర్ అల్లూరి వాణిరెడ్డి సూచించారు. బుధవారం అధికారులతో కలిసి మున్సిపాలిటీలోని ముంపు ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ శిథిలావస్థలో ఉన్న భవనాల్లో ప్రజలు నివాసం ఉండొదన్నారు. మున్సిపల్ సిబ్బంది పాత భవనాల జాబితాను రూపొందించి నోటీసు లు జారీ చేయాలన్నారు. వర్షపు నీరు నిలవడం, డ్రైనేజీ సమస్యలు ఉన్నట్లయితే మున్సిపల్ కార్యాలయంలోని టోల్‌ఫ్రీ నంబర్ 733087 7393 ద్వారా సంబంధిత అధికారులకు సమాచారం అందజేయాలని సూచించారు. ఆమె వెంట డీఈ వెంకన్న, ఏఈ ఇష్రత్ ఆయేషా, ఇరిగేషన్ వర్క్ ఇన్‌స్పెక్టర్ జనార్దన్ తదితరులు ఉన్నారు.



ఉస్మాన్‌నగర్‌లో పరిస్థితిని సమీక్షిస్తున్న కమిషనర్ వాణిరెడ్డి



మరియాపురంలో పత్తి విత్తనాలు నాటుతున్న మహిళ కూలీలు

తొలకరి పులకింత

- ఖరీఫ్ సాగుకు సమాయత్తం
- పత్తి విత్తనాలు విత్తుతున్న రైతులు

షాబాద్: మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం రైతులు పత్తి విత్తనాలు నాటుతున్నారు. ఖరీఫ్ సాగుకు రైతులు సమాయత్తమవుతున్నారు. ఈ ఏడాది వేసవిలో అకాల వర్షాలు పడడంతో రైతులు ముందుగానే దుక్కులు దున్నుకొని సాగుకు సిద్ధంగా ఉన్నారు. మరికొందరు రైతులు చెరువు మట్టి, పశువులు, కోడి ఎరువు చేలకు తోలుకొని పంటల సాగుకు సిద్ధం చేశారు. ఈ సందర్భంగా రోహిణీ కార్తెలో సోమవారం, బుధవారం వర్షం కురవడంతో రైతులు పత్తి విత్తనాలు నాటుతున్నారు. కొందరు పొడి దుక్కిలోనే పత్తి, మొక్కజొన్న పంటలు సాగు చేయగా తొలకరి వానలు కురవడంతో షాబాద్ మండలం మరియాపూరం, అంతారం, కుర్వగూడ, కేసారం, బోడంపహాడ్ గ్రామాల్లో పత్తి విత్తనాలు నాటుతున్నారు. రోహిణీ కార్తెలో విత్తనాలు నాటితే మంచి దిగుబడి వస్తుందని రైతులు సాగుబాట పట్టారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

- బీఆర్ఎస్ నాయకుడు హరికృష్ణగౌడ్

షాద్‌నగర్‌రూరల్: ఆపద సమయంలో మనం చేసే రక్తదానం ప్రాణదానంతో సమానమని బీఆర్ఎస్ నాయకుడు హరికృష్ణగౌడ్ అన్నారు. బూర్గుల గ్రామానికి చెందిన పోలె సాయిబాబా కొంతకాలంగా కిడ్నీ సమస్యతో పంజాగుట్టలోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. చికిత్స నిమిత్తం సాయిబాబకు బీ-పాజిటివ్ రక్తం అవసరమని వైద్యులు తెలియజేశారు. విషయం తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన హరికృష్ణగౌడ్, గంగపురం మల్లేశ్, ఆంజనేయులు, యాదయ్య ఆసుపత్రికి చే రుకొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా హరికృష్ణగౌడ్ మాట్లాడుతూ అత్యవసర సమయంలో రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలన్నారు. రక్తదానంపై ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దన్నారు.

బడిబాటను సద్వినియోగం చేసుకోండి

నందిగామ: నేటి నుంచి నిర్వహించనున్న బడిబాట కార్యక్రమాన్ని చిన్నారుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ కృష్ణారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. బడీడు పిల్లలు ఎట్టి పరిస్థితుల్లో బడిలోనే ఉండాలని, ఈ మేరకు నేటి నుంచి వారంరోజుల పాటు గ్రామాల్లో ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తారన్నారు. 5 ఏళ్ల లోపు చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలన్నారు. 5 ఏళ్లు పైబడిన పిల్లలందరినీ తప్పనిసరిగా పాఠశాలలో చేర్పించే విధంగా ప్రతిఒక్కరూ చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. చిన్నారుల తల్లిదండ్రులు సైతం ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని సూచించారు.

ఆర్థికసాయం

కేశంపేట: మండల పరిధిలోని పోమాల్‌పల్లి గ్రామానికి చెందిన పబ్బే లక్ష్మమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. మృతురాలిది నిరుపేద కుటుంబం కావడంతో స్త్రీశిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ జిల్లా చైర్‌పర్సన్ తాండ్ర విశాలశ్రావణ్‌రెడ్డి రూ.5వేలు అందజేశారు. గ్రామస్తులు రూ.2,500ల ఆర్థికసాయం దశదినకర్మల నిమిత్తం కుటుంబ సభ్యులకు సాయం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కృష్ణయ్య, రమేశ్, చంద్రారెడ్డి, ముత్యాలురెడ్డి, శ్రీనివాసులు, రాజు, చంద్రయ్య, వెంకటయ్య, మహేశ్‌చారి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో బీజేపీకే భవిష్యత్

షాద్‌నగర్: భవిష్యత్‌లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీవర్ధన్‌రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ ఎంపీగా విజయం సాధించిన డీకే అరుణను బుధవారం హైదరాబాద్‌లో గల ఆమె నివాసంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీవర్ధన్‌రెడ్డి, అందె బాబయ్యల ఆధ్వర్యంలో పలువురు నాయకులు కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ అరుణకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీజేపీతోనే పాలమూరు ప్రాంతం అభివృద్ధి చెందుతుందనే ఉద్దేశంతో ప్రజలు డీకే అరుణకు పట్టం కట్టారన్నారు. రామరాజ్యం కోసం పాలమూరు ప్రజలు అరుణమ్మకు అండగా నిలిచారని పేర్కొన్నారు. కేంద్రంలో డీకే అరుణ కీలక పాత్ర పోషించడం ఖాయమన్నారు. భవిష్యత్‌లో తెలంగాణలో కూడా బీజేపీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో గతంలో కంటే బీజేపీ ఎంతో పుంజుకుందన్నారు. దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న బీజేపీ ప్రభుత్వానికి ప్రజలు మరోసారి పట్టం కట్టారన్నారు. దేపల్లి అశోక్‌గౌడ్, అశోక్, రఘురాం, చెన్నయ్య, రాము, శ్రవణ్, రమేశ్, సందీప్ పాల్గొన్నారు.

కందుకూరులో బీజేపీకి 3,063 ఓట్ల మెజార్టీ

కందుకూరు: లోక్‌సభ ఎన్నికల్లో కందుకూరు మండలంలో 17,193 ఓట్లతో బీజేపీ ప్రథమ స్థానంలో నిలవగా, 14,130 ఓట్లతో కాంగ్రెస్ ద్వితీయ స్థానంలో నిలిచింది. 6,992 ఓట్లతో బీఆర్ఎస్ మూడో స్థానానికి పరిమితమైంది. మొత్తంగా బీజేపీ 3,063 ఓట్ల మెజార్టీ సాధించింది. 20 గ్రామాల్లో బీజేపీ, 12 గ్రామాల్లో కాంగ్రెస్, తిమ్మాయిపల్లిలో మాత్రమే బీఆర్ఎస్ ఆధిక్యాన్ని ప్రదర్శించింది. కాగా గ్రామాల వారీగా ఆయా పార్టీలకు పోలైన ఓట్ల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

గ్రామం పేరు	బీఆర్ఎస్	బీజేపీ	కాంగ్రెస్	మెజార్టీ
చిప్పలపల్లి	228	570	134	342(బీజేపీ)
మురళీనగర్	117	262	277	15(కాంగ్రెస్)
ధన్నారం	165	453	194	259(బీజేపీ)
పులిమామిడి	165	626	401	225(బీజేపీ)
దావూద్‌గూడ	72	284	375	91(కాంగ్రెస్)
బాచుపల్లి	194	220	512	292(కాంగ్రెస్)
నేదునూరు	580	1089	1507	418(కాంగ్రెస్)
దాసర్లపల్లి	241	546	523	23(బీజేపీ)
ముచ్చర్ల	206	622	386	236(బీజేపీ)
ఊట్లపల్లి	141	335	185	150(బీజేపీ)
సార్లరావులపల్లి	283	110	336	53(కాంగ్రెస్)
సాయిరెడ్డిగూడ	112	236	351	115(కాంగ్రెస్)
కొత్తగూడ	205	678	300	378(బీజేపీ)
జైత్వారం	66	722	251	471(బీజేపీ)
కొత్తూర్	185	551	357	194(బీజేపీ)
గూడూరు	294	865	365	500(బీజేపీ)
కందుకూరు	473	889	1015	126(కాంగ్రెస్)
దెబ్బడగూడ	115	970	670	300(బీజేపీ)
తిమ్మాయిపల్లి	385	110	323	62(బీఆర్ఎస్)
మీర్‌ఖాన్‌పేట	439	303	623	184(కాంగ్రెస్)
బేగరికంచె	131	108	228	97(కాంగ్రెస్)
ఆకులమైలారం	275	1134	660	474(బీజేపీ)
గుమ్మడవెల్లి	170	895	536	359(బీజేపీ)
కొలన్‌గూడ	86	176	198	22(కాంగ్రెస్)
మాదాపూర్	90	443	355	88(బీజేపీ)
తిమ్మాపూర్	414	1127	545	582(బీజేపీ)
జబ్బార్‌గూడ	80	176	87	89(బీజేపీ)
బేగంపేట	211	607	442	165(బీజేపీ)
రాచులూరు	120	557	635	78(కాంగ్రెస్)
కటికపల్లి	74	184	92	92(బీజేపీ)
లేమూరు	382	959	1009	50(కాంగ్రెస్)
అగర్‌మియాగూడ	128	208	118	80(బీజేపీ)
నరస్వతిగూడ	165	178	140	13(బీజేపీ)

మహేశ్వరంలో బీజేపీకి 5,488 ఆధిక్యం

మహేశ్వరం: మహేశ్వరం నియోజకవర్గంలోని పార్లమెంట్ ఎన్నికల్లో మండలంలోని 31 గ్రామ పంచాయతీలో 51 పోలింగ్ బూతుల్లో తుక్కుగూడ మున్సిపాలిటీలోని గ్రామాలను మినహాయిస్తే బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులకు వచ్చిన ఓట్లు ఇలా ఉన్నాయి. మండలంలో బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి 16,163 ఓట్లు, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డికి 10,675 ఓట్లు, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు 5,853 ఓట్లు పోలయ్యాయి. బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిపై 5,488 ఓట్ల ఆధిక్యత కనబర్చారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మూడో స్థానంలో నిలిచారు. మొత్తానికి మండలంలోని 31 గ్రామ పంచాయతీల్లో బీజేపీ పార్టీ ఆధిక్యంలో నిలిచింది.

మహేశ్వరం మండలంలో గ్రామాల వారీగా పార్టీలకు వచ్చిన ఓట్లు

గ్రామం	బీజేపీ	కాంగ్రెస్	బీఆర్ఎస్	అధిక్యం-పార్టీ
గొల్లూరు	584	360	104	224(బీజేపీ)
నాగిరెడ్డిపల్లి	423	107	176	247(బీజేపీ)
నాగారం	1725	874	336	851(బీజేపీ)
నందుపల్లి	143	211	122	68(కాంగ్రెస్)
హర్షగూడ	1172	379	206	793(బీజేపీ)
తుమ్మలూరు	1022	601	366	421(బీజేపీ)
మోహబ్బత్‌నగర్	243	129	53	114(బీజేపీ)
సిరిగిరిపురం	526	181	163	345(బీజేపీ)
గంగారం	358	244	49	114(బీజేపీ)
మహేశ్వరం	3242	1787	1264	1455(బీజేపీ)
మన్సాన్‌పల్లి	502	787	204	285(కాంగ్రెస్)
పెంద్యాల	526	552	238	26(కాంగ్రెస్)
దబిల్‌గూడ	441	43	60	381(బీజేపీ)
అమీర్‌పేట్	1597	876	364	721(బీజేపీ)
చిన్నతూప్ర	637	359	165	278(బీజేపీ)
కల్వకోల్	604	316	121	288(బీజేపీ)
మాణిక్యమ్మగూడ	407	48	336	71(బీజేపీ)
సుభాన్‌పూర్	462	621	234	159(బీజేపీ)
దుబ్బచర్ల	486	485	224	1(బీజేపీ)
ఘట్టుపల్లి	380	413	307	33(కాంగ్రెస్)
ఆకన్‌పల్లి	190	430	133	240(కాంగ్రెస్)
కోళ్లపడకల్	278	529	440	89(కాంగ్రెస్)
పోరండ్ల	215	343	188	128(కాంగ్రెస్)
మొత్తం	16,163	10,675	5,853	5,488(బీజేపీ ఆధిక్యం)

పారిశుధ్యం లోపించకుండా చర్యలు: ఎంపీడీఓ సుమతి

నందిగామ: వర్షాకాలం ప్రారంభమవుతున్న ప్రస్తుత తరుణంలో గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీడీఓ సుమతి గ్రామ కార్యదర్శులకు సూచించారు. మండల కేంద్రమైన నందిగామలో బుధవారం గ్రామ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామాల్లోని ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, అదే విధంగా మురికికాల్వలను ఎప్పటికప్పుడూ శుభ్రం చేస్తూ పారిశుధ్యం లోపించకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతేకాకుండా హరితహారం కార్యక్రమంలో భాగంగా గతంలో నాటిన మొక్కలను సంరక్షించుకోవాలని, మళ్లీ మొక్కలు నాటేందుకు అనువైన ప్రదేశాలను గుర్తించాలని వివరించారు. కార్యక్రమంలో ఎంపీఓ శ్రీనివాస్, కార్యదర్శులు జానకీరాం, మల్లికార్జున్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.